


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 330 | జులై 29 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# ఆర్ఎంపీలపై చర్యలు ఉంటాయా..?

- ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్ఎంపీలా..?
- కమలాపూర్ మండలంలో యథేచ్ఛగా అనధికార వైద్య సేవలపై ఆరోపణలు..!
- అర్హత లేకుండానే మందులు, యాంటీబయాటిక్స్ వినియోగిస్తున్నారనే విమర్శలు..!
- డీఎంహెచ్ఓ మౌనం వెనుక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు..!




**మన దునియా,హనుమకొండ జిల్లా:కమలాపూర్:జూలై 28**

కమలాపూర్ మండల వ్యాప్తంగా ఆర్ఎంపీల పేరుతో కొందరు నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలు అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అర్హతలు, అనుమతులు లేకుండానే రోగులకు చికిత్స చేయడం, ఇంజెక్షన్లు ఇవ్వడం, సెలైన్‌లు ఎక్కించడం, వివిధ రకాల మందులు అందించడం వంటి చర్యలు జరుగుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు ఆర్ఎంపీలు వైద్య సేవల పేరుతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న రోగులను కూడా ఆసుపత్రులకు పంపకుండా తమ వద్దే చికిత్స చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలాంటి ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నప్పటికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమగ్ర తనిఖీలు చేపట్టకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

(మిగతా 2వ పేజీలో..)

## రేపిస్టుల మద్దతుదారుడు: కొత్త విద్యామంత్రిపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

- కొత్త విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలను జోషి గతంలో సమర్థించడమే కారణం
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ

కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి నియామకంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జోషిని రేపిస్టుల మద్దతుదారుడి అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. బిల్కిస్ బానో కేసులో దోషుల విడుదలను గతంలో సమర్థించిన వ్యక్తికి కీలకమైన విద్యాశాఖను ఎలా అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు.మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "నేరస్తులను సమర్థించే వ్యక్తి కంటే నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. ప్రహ్లాద్ జోషి నియామకం మన విద్యా వ్యవస్థకు,

(మిగతా 2వ పేజీలో..)




## పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన చట్టం.. రూ.10 కోట్ల వరకు జరిమానా

- లోక్‌సభలో పేపర్ లీకేజీ నిరోధక బిల్లుపై చర్చ
- వ్యవస్థీకృత ముఠాలకు రూ.10 కోట్ల వరకు జరిమానా విధించే ప్రతిపాదన
- నేరానికి పాల్పడిన వారికి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష
- కేసుల విచారణకు ఫాస్ట్-ట్రాక్ కోర్టుల ఏర్పాటు



పార్లమెంటులో గత కొన్ని రోజులుగా నెలకొన్న

(మిగతా 2వ పేజీలో..)

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు.. ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను

(మిగతా 2వ పేజీలో..)



## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్
- హైడ్రా పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ నేతల నివాసాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్న

హైడ్రా కమిషనర్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రం రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. హైడ్రాను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్లాక్‌మెయిల్ సాధనంగా వాడుకుంటోందని, హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో..)



RNI Number
మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ఆర్ఎంపీలపై చర్యలు ఉంటాయా..?

(మొదటి పేజీ తరువాయి)

కమలాపూర్ మండలంలో అనధికార వైద్య సేవలపై ఫిర్యాదులు ఉన్నాయా? ఉంటే వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.డీఎంహెచ్ఓ కార్యాలయం ఎందుకు మౌనం పాటిస్తోంది? తనిఖీలు నిర్వహించేందుకు ఎలాంటి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారా? నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటారా? లేక యథాతథ పరిస్థితులే కొనసాగుతాయా? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది.అయితే ఈ అంశంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించి, నిబంధనలు ఉల్లంఘించిన వారు ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదే సమయంలో ఆరోపణలకు గురైన వారికి కూడా తమ వివరణ ఇచ్చుకునే అవకాశం కల్పించి, అధికారిక విచారణ ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని ఆయన విమర్శించారు.మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, బిల్డర్లను, సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేయడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన వారి ఆస్తుల జోలికి వెళ్లడం లేదని, ఇదే నిజమైతే ముఖ్యమంత్రి సోదరుడి అక్రమ కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశంలో ఏ అధికారి అయినా 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా రేవంత్ రెడ్డికి వేటకుక్కలా మారిందని, దీనిని అడ్డుపెట్టుకుని బిల్డర్ల వద్ద 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సోదరుడి నివాసంతో పాటు కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, మహేందర్ రెడ్డి, కేవీపీల అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ స్పందించారు. ఈ ఉదంతంతో దేశ యువత మొదటిసారిగా మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో సరైన మద్దతు ఇవ్వలేకపోవడంతో, విద్యార్థులే నేరుగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం వచ్చినప్పుడు యువత తప్పకుండా స్పందిస్తుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ హయాంలో నీట్ పేపర్ మూడుసార్లు లీక్ అయిందంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## రేపిస్టుల మద్దతుదారుడు: కొత్త విద్యామంత్రిపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి విద్యార్థికి అవమానకరం" అని వ్యాఖ్యానించారు. క్యాబినెట్‌లో ఇతర సమర్థులైన మంత్రులు ఉండగా, జోషినే ఎందుకు ఎంచుకున్నారో ప్రధాని సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సైతం లోక్‌సభలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. గర్భిణిపై అత్యాచారం చేసిన వారి విడుదలను సమర్థించిన వ్యక్తికి కీలక పదవి ఇవ్వడం ద్వారా దేశంలోని కోట్ల మంది విద్యార్థినులకు ప్రధాని ఎటువంటి సందేశం పంపుతున్నారని ఆమె ప్రశ్నించారు.నీట్ పరీక్ష పత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలను అప్పగించారు. 2018లో గుజరాత్ ప్రభుత్వం బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులను విడుదల చేయగా, అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న జోషి ఆ నిర్ణయాన్ని సమర్థించారు. దోషులు జైలులో సుదీర్ఘ కాలం గడిపారని, వారి ప్రవర్తన బాగుందని ఆయన పేర్కొనడం అప్పట్లో వివాదాస్పదమైంది. అయితే, 2024లో సుప్రీంకోర్టు ఈ విడుదలను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.మరోవైపు, కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిత్వ హననం కిందకు వస్తాయని ఆరోపించింది. ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో, స్పీకర్ ఓం బిర్లా ఆమె ప్రసంగంలోని కొన్ని భాగాలను సభ రికార్డుల నుంచి తొలగించాలని ఆదేశించారు.

# హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు.. ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు."బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

# పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన చట్టం.. రూ.10 కోట్ల వరకు జరిమానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టంభన తొలగిపోయింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టడమే లక్ష్యంగా రూపొందించిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'పై మంగళవారం లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. నీట్ పేపర్ లీక్ వివాదంపై విపక్షాల ఆందోళనలతో స్తంభించిన సభా కార్యక్రమాలు తిరిగి యథాస్థితికి చేరుకున్నాయి.ఈ బిల్లును సోమవారం సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, మంగళవారం నాటి చర్చను ప్రారంభించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు ఒక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. పేపర్ లీకేజీలు ప్రస్తుతం వ్యవస్థీకృత నేరాలుగా మారాయని, గత ప్రభుత్వాల హయాంలోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన గుర్తుచేశారు. నూతన నిబంధనల ప్రకారం, పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యక్తులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత ముఠాల విషయంలో కనీసం ఏడేళ్ల జైలు శిక్ష, గరిష్ఠంగా రూ. 10 కోట్ల జరిమానా విధించేలా సవరణలు ప్రతిపాదించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కేసుల దర్యాప్తును రెండు నెలల్లోనే పూర్తి చేయాలని, ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా మూడు నెలల్లోపు తీర్పు వెలువడేలా బిల్లులో నిబంధనలను పొందుపరిచినట్లు ఆయన వివరించారు.

# అభిజీత్ దీప్కేకు క్యూ కట్టిన పెళ్లి సంబంధాలు!

**సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు వెల్లువెత్తుతున్న పెళ్లి సంబంధాలు**

**నీట్ నిరసనల సమయంలో తమకు బెదిరింపులు వచ్చాయని కుటుంబ సభ్యులు వెల్లడి**


**రెండు వారాల పాటు కొంకణ్‌లో అజ్ఞాతంలో ఉన్నామని తెలిపిన తల్లి అనితా దీప్కే**



నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై విద్యార్థుల పక్షాన నిలిచి, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు దారితీసిన పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కుటుంబ సభ్యులు ఇటీవల మీడియాతో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒకవైపు తమ 30 ఏళ్ల కుమారుడికి పెళ్లి సంబంధాలు వెల్లువెత్తుతుండగా, మరోవైపు నిరసనల సమయంలో తాము తీవ్రమైన బెదిరింపులను ఎదుర్కొన్నామని వారు గుర్తుచేసుకున్నారు.అభిజీత్ తల్లి అనితా దీప్కే మాట్లాడుతూ, సీజేపీ ఆధ్వర్యంలో నిరసనలు ప్రారంభం కాకముందు నుంచే తమ కుమారుడికి వివాహ సంబంధాలు వస్తున్నాయని, అవి ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ లేదా వచ్చే ఏడాది జనవరి నాటికి అతడికి వివాహం చేయాలని తాము ఆశిస్తున్నామని, అయితే తుది నిర్ణయం అభిజీత్‌దేనని ఆమె స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే తమ కుమారుడితో చర్చించినట్లు పేర్కొన్నారు.సీజేపీ స్థాపన గురించి అభిజీత్ ప్రకటించిన తర్వాత తమకు బెదిరింపు కాల్స్ వచ్చాయని, తత్ఫలితంగా దాదాపు రెండు వారాల పాటు అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. అభిజీత్ బోస్టన్‌లో ఉన్నందున, భారత్‌లో నివసిస్తున్న తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుంటామని కొందరు హెచ్చరించడంతో, సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని అభిజీత్ తమకు సూచించాడని తెలిపారు. దీంతో ఛత్రపతి శంభాజీనగర్‌లోని తమ నివాసాన్ని వదిలి, కొంకణ్‌లోని బంధువుల ఇంట్లో తలదాచుకున్నట్లు అనితా దీప్కే వివరించారు.నిరసనల సమయంలో అభిజీత్‌పై కొందరు దాడి చేసి, చెంపపై కొట్టి, సిరా చల్లిన ఘటనలు తనను తీవ్రంగా కలచివేశాయని ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. అటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని, ధైర్యంగా ఉండాలని తన కుమారుడు తమకు ధైర్యం చెప్పాడని ఆమె గుర్తుచేసుకున్నారు.

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం.. జలమయమైన రోడ్లు, స్తంభించిన ట్రాఫిక్

భాగ్యనగరాన్ని మంగళవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకధాటిగా కురిసిన కుండపోత వానకు రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా కార్యాలయాల పనివేళలు ముగిసే సమయం కావడంతో హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మియాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గం, మణికొండ, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ సహా నగరంలోని పలు ప్రాంతాల్లోపై వర్షం ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పోలీసులు రంగంలోకి దిగి కీలక జంక్షన్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అదే సమయంలో హైడ్రా బృందాలు రహదారులపై నిలిచిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేశాయి. కాగా, సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కూడా నగరంలో పలుచోట్ల వర్షం కురిసింది.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
జులై । బుధవారం । 29 । 2026



# భారత్ సరిహద్దులో చైనా యుద్ధ విమానాలు!

**మన దునియా న్యూఢిల్లీ:జులై 28**

భారత్ సరిహద్దు సమీపంలో చైనా తన సైనిక కదలికలను మరోసారి మమ్మురం చేసినట్టు తెలుస్తుం ది, వైమానిక స్థావరంలోఅత్యాధునిక 'జె-20 మైటీ డ్రాగన్' స్టెల్త్ యుద్ధ విమానాల మోహరిం పును చైనా గణనీ యంగా పెంచింది. వాంటార్ శాటిలైట్ తీసిన ఫోటోల ప్రకారం.. ఈ ఏడాది జూన్ చివరి వారం, జులై ప్రారంభంలో చైనా తన రెండు ఎయిర్ బేస్‌లలో కలిపి దాదాపు 11 జె-20 యుద్ధ విమానాలను మోహరించినట్లు స్పష్టమవుతోంది. జులై 9న ఉపగ్రహాలు తీసిన ఫోటోల ప్రకా రం.. షింజియాంగ్ ఉయ్ఘర్ అటామస్ ప్రాంతంలోని రక్షణ, పౌర రవాణాకు ఉపయోగపడే హోతాన్ ఎయిర్‌బేస్ రన్‌వేపై ఏడు జె-20 విమానాలు నిలిపి ఉంచారు. ఈ స్థావరం లేహ్‌కు ఈశాన్యంగా 389 కి.మీ, ఉత్తర లడఖ్ లోని భారత వాయు సేనకు చెందిన దౌలత్ బేగ్ ఓల్డీ రన్‌వేకు ఈశాన్యంగా కేవలం 245 కి.మీ దూరంలో ఉంది. మీడియా సేకరించిన ఉపగ్రహ ఫోటోల ప్రకారం.. ఓ చైనా ఎయిర్‌బేస్‌లో ఇంత పెద్ద సంఖ్యలో జె-20 విమానాలు కనిపించడం ఇదే మొదటిసారి. భారత్‌వైపు 11 యుద్ధ విమానాలు ఈ నివేదికలోని రెండో ఫోటో ప్రకారం.. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌కు వాయువ్యంగా 344 కి.మీ. దూరంలోని టిబెట్‌లోని లాసా పరిధిలో ఉన్న దమ్ షుంగ్ ఎయిర్‌బేస్‌లో



నాలుగు జె-20 విమానాలు కనిపిం చాయి. హోతాన్‌లో ఏడు, దమ్‌షుంగ్‌లో నాలుగు జె-20 విమానాలను జీ 20 మోహరించడంతో.... భారత్‌కు సమీపంలో ఉన్న ఎత్తైన ప్రదేశాల్లోని స్థావరాల నుంచి 5జీ యుద్ధ విమాన కార్యకలా పాలు నిర్వహించడం పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ వాయు సేనకు నిత్యకృత్యంగా మారింది.. ఇది కేవలం సంకేతాలు ఇవ్వడానికి పరిమితం కాదని స్పష్టమవుతోంది..

# విజయనగరం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం!

**మన దునియా,విజయనగరం జిల్లా:జులై 28**

విజయనగరం జిల్లా చెల్లూరు హైవేపై సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, దైవ దర్శనానికి బయలు దేరిన ఆ కుటుంబా ల్లో ఊహించని విషాదం నెలకొంది. చెల్లూరు వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఓ లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాలుడు సహా ముగ్గురు ప్రాణా లు కోల్పోయారు. మరో 13 మందికి తీవ్ర గాయాలయ్యా యి.దైవదర్శనానికి వెళ్తుండగా మృత్యు ఒడికి - ఆగి ఉన్న బొలెరోను ఢీకొట్టిన లారీ - ముగ్గురు దుర్మరణం విషాదం నింపిన దైవదర్శనం : ప్రమాద బాధితులంతా అనకాపల్లి జిల్లా పద్మనాభం మండలం బొచ్చపేట గ్రామానికి చెందినవారు. వీరంతా కలిసి ఒడిశా రాష్ట్రం రాయగడలో కొలువైన మజ్జి గౌరమ్మ అమ్మవారి దర్శనానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు.అందుకోసం ఓ బొలెరో వాహనాన్ని అద్దెకు తీసుకొని ఆ వాహనంలో మొత్తం 16 మంది ప్రయాణి కులు బయలు దేరారు. వీరిలో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు. వీరు ప్రయాణిస్తున్న వా హనం విజయనగరం జిల్లా చెల్లూరు సమీ పానికి చేరుకోగానే ఈ ఘోర ప్రమాదం జరిగింది.జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన ఓ లారీ బలంగా ఢీకొట్టింది. లారీ అతి వేగంగా రావడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉంది. బొలెరో వాహనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో బొచ్చపేటకు చెందిన రాంబాబు (50), నారాయణరావు (50) తో పాటు.. మోహన్ నాయుడు (8) అనే ఎనిమిదేళ్ల బాలుడు అక్కడి కక్కడే



దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో రాంబాబు, నారాయణరావు ఇద్దరూ పెయింటింగ్ పనులు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇప్పుడు వారిద్దరూ మృతి చెందడంతో ఆయా కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో మునిగిపోయాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# 7,000 మంది విద్యార్థులకు హెచ్ఐవీ పాజిటివ్

**మన దునియా,కర్ణాటక:జులై 28**

కర్ణాటక ప్రభుత్వం ఉన్నత విద్యా రంగంలో ఒక కీలకమైన, సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, మరియు ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులకు హెచ్ఐవీ పరీక్షలు మరియు కౌన్సెలింగ్‌ను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.బియువతలో వేగంగా విస్తరిస్తున్న హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టడం మరియు విద్యార్థుల్లో ముందస్తు అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంది.జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, కర్ణాటక వ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 2.60 లక్షల మంది హెచ్ఐవీ బాధితులు ఉన్నారు. అయితే, వీరిలో సుమారు 54,000 మందికి తమకు ఈ వైరస్ సోకిన విషయమే తెలియకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువతలోనే ఈ వ్యాధి అత్యంత వేగంగా విస్తరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో 18 నుండి 25 ఏళ్ల వయస్సు గల 7,000 మందికి పైగా విద్యార్థులకు హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ కావడం ఆరోగ్య రంగాన్ని మరియు ప్రభుత్వ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది. కళాశాల దశలోనే విద్యార్థులు ఈ రకమైన ఆరోగ్య ప్రమాదాల బారిన పడుతుండటంతో, ఉన్నత విద్యాసంస్థలను వేదికగా చేసుకుని నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావించింది.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మరియు వృత్తి విద్యా కళాశాలల్లో




ఆరోగ్య పరీక్షలతో పాటు నిపుణులతో కౌన్సెలింగ్ సెషన్లను క్రమం తప్పకుండా నిర్వహించనున్నారు. వ్యాధి లక్షణాలు, వ్యాప్తి చెందే మార్గాలు, మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం ద్వారా హెచ్ఐవీకి అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ ఈ చర్య వ్యాధి ముందస్తు గుర్తింపునకు మరియు బాధితులకు సకాలంలో చికిత్స అందించడానికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మెదక్ జిల్లాలో ఉప్పొంగుతున్న మంజీరా.. నిండిన ఘనపూర్ ఆనకట్ట

**మన దునియా,మెదక్ జిల్లా: జులై 28**

గత మూడు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా మెదక్ జిల్లాలోని మంజీరా నదికి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈ నేపథ్యంలో, జిల్లాలోని ప్రముఖ మధ్యతరహా సాగునీటి ప్రాజెక్ట్ అయిన ఘనపూర్ ఆనకట్ట నిండుకుండలా మారి, మంజీరా నది ఉద్ధృతంగా పొంగి ప్రవహిస్తోంది.ఈ ఘనపూర్ ఆనకట్ట పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 0.2 టీఎంసీలు కాగా, ప్రస్తుతం ఎగువ నుండి వస్తున్న వరద ఉధృతితో ఆనకట్ట పూర్తిస్థాయిలో నిండింది. నది పరవళ్ళు తొక్కుతుండటంతో స్థానిక రైతులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అయితే వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నందున, నది పరీవాహక ప్రాంతాల ప్రజలు మరియు మంజీరా తీర ప్రాంతాల మత్స్యకారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తగిన ముందస్తు చర్యలు చేపట్టారు. నదిని దాటడం గానీ, చేపల వేటకు వెళ్లడం గానీ చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో అక్రమాలు!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:జులై 28**



కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కిన వ్యక్తుల నుం చి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి వారికి బదులు మరో వ్యక్తిని కోర్టులో హాజరు పరిచిన ఈ వ్యవహారంలో ముగ్గురు పోలీసులపై సస్పెన్షన్ వేటు పడింది, ఈ వ్యవహారంలో ఆర్ఎస్ఐ శనిగల శ్రీకాంత్, కోర్టు డిస్పోజల్ కానిస్టేబుల్ సాయి, ట్రాఫిక్ స్టేషన్ రైటర్ కిరణ్ ను కరీంనగర్ జిల్లా సీపీ గౌస్ అలం, సస్పెండ్ చేశారు. సుమారు 130 కేసు ల్లో రూ.20 లక్షల వరకు అక్రమంగా వసూలు చేసినట్లు ఆరోపణలు వ్యక్తమ వుతున్నాయిఅంతేకాకుండా, కోర్టును కూడా పోలీసులు తప్పుదారి పట్టించా రు.అసలు నిందితుల స్థానంలో ఇతర వ్యక్తులను హాజరుపరిచారు. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిం చిన ఉన్నతాధికారు లు ప్రాథమిక విచా రణ నిర్వహించి, ఆరోపణలు ఎదు ర్కొంటున్న ఆర్ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు ఇద్దరు ట్రాఫిక్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు.ప్రస్తుతం ఈ ఘటనపై శాఖాపరమైన విచార ణ కొనసాగుతోంది. పూర్తి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెలుగు లోకి వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణ సర్కార్ బడి విద్యార్థులకు కొత్త యూనిఫామ్


**మన దునియా,హైదరాబాద్:జులై 2**




తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం సరికొత్త థ్రిల్‌ను ఇవ్వబోతోంది. ఎందుకంటే, ఎప్పటి నుంచో ఉన్న పాత రెడ్ యాష్ కలర్ డ్రెస్సులకు ప్రభుత్వం గుడ్-బై చెప్పేసింది. వాటి స్థానంలో ట్రెండీ గా ఉండే సరికొత్త రంగులను, అదిరి పోయే కిట్లను ప్రవేశపెట్టింది. ఇకపై ప్రభుత్వ స్కూల్ పిల్లలు కూడా ప్రైవేట్ స్కూల్స్ తరహాలోనే ఫుల్ జోష్‌తో క్లాస్ రూమ్ లోకి అడుగుపెట్టను న్నారు. మొత్తం 27 లక్షల మంది విద్యార్థులకు రెండు జతల సరికొత్త యూనిఫాంలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోంది. ఈసారి రెండు కేటగిరీలుగా డిజైన్లను మార్చారు. సాధారణ పాఠశాలల అబ్బాయిల షర్టులు, అమ్మాయిల టాప్స్ అన్నీ క్లాసీగా ఉండే లైట్ బ్లూ రంగులోకి మారాయి. అలాగే అబ్బాయిల ప్యాం ట్లు, అమ్మాయిల బాటమ్స్ ముదురు నీలం రంగులో ఉంటాయి. ఇక గురుకుల పాఠశాల విద్యార్థులకు మెరూన్ చెక్స్ టాప్, దానికి మ్యాచ్ అయ్యేలా ప్లెయిన్ మెరూన్ లోవర్స్‌ను కేటాయించారు. అలాగే, ఇకపై 6, 7 తరగతులు చదివే అబ్బాయిలకు కూడా ప్యాంట్లు తప్పనిసరి చేస్తూ విద్యాశాఖ కీలక ఆదేశాలు ఇచ్చింది. దుస్తులు ఎక్కువ కాలం మన్నేలా ప్రముఖ 'మఫత్‌లాల్' సంస్థ నుండి 2.41 కోట్ల మీటర్లు, తెలంగాణ చేనేత సంస్థ నుంచి 55.32 లక్షల మీటర్ల నాణ్యమైన వస్త్రాన్ని సేకరించారు. అంతే కాదు ప్రభుత్వ పాఠశాలల చరిత్ర లోనే తొలిసారి గా విద్యార్థులకు యూనిఫాంతో పాటు బూట్లు, సాక్సులు, బెల్టులను కూడా ఇస్తున్నారు. ఇక గురుకుల విద్యార్థు లకైతే బ్యాగు, టై, బెడ్డింగ్, ప్లేటు, గ్లాసులతో కూడిన గ్రాండ్ కిట్ అందిస్తు న్నారు.ఇవే కాకుండా, చరిత్రలో ముందె న్నడూ లేని విధంగా 2 లక్షల మంది ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా కాలేజీ బ్యాగు, బెల్టు, టై, బూట్లు, సాక్సులను పంపిణీ చేస్తుండటం విశేషం. ఈ యూనిఫాంల కుట్టు పనిని పూర్తిగా మహిళా స్వయం సహాయక సంఘాల కు అప్పగించారు.

# మూడోసారీ ఆడపిల్లేనని అబార్షన్.. మహిళ మృతి.. జనగామ జిల్లాలో ఘటన, ఇద్దరు అరెస్ట్..

**మన దునియా,జనగామ జిల్లా: జులై 28**




మూడో సారీ ఆడపిల్లే అని తేలడంతో అబార్షన్ చేసుకున్న మహిళ తీవ్ర రక్తస్రావంతో చనిపోయింది. మహిళ మృతికి కారణమైన నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే... జనగామ జిల్లా రఘునాథపల్లి మండలానికి చెందిన భాస్కర్ గౌడ్ కు దేవరుప్పుల మండలం కొలుకొండ గ్రామానికి చెందిన శ్రావణి (35)తో వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. భాస్కర్ గౌడ్ హైదరాబాద్ లో ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు.శ్రావణి మూడోసారి గర్భం దాల్చడంతో కొన్ని రోజులుగా తల్లిగారింట్లో ఉంటోంది. ఇటీవల శ్రావణి, ఆమె తల్లి శోభ హనుమకొండలోని ఓ ప్రైవేట్ డయాగ్నోస్టిక్స్ సెంటర్ నిర్వాహకుడు ప్రవీణ్ దగ్గరకు వెళ్లగా.. అతడు శ్రావణిని పరీక్షించి కడుపులో ఉన్నది ఆడపిల్ల అని చెప్పాడు. ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉండగా.. మళ్లీ అమ్మాయి అని తేలడంతో అబార్షన్ చేయించాలని నిర్ణయించారు. దీంతో కోలుకొండకు చెందిన ఆర్ఎంపీ రచ్చ శ్రావణ్ కుమార్ సహకారంతో జనగామలోని సంజయ్ నగర్ కు చెందిన ప్రైవేట్ ఏఎన్ఎం అనసూయను కలిశారు.ఆమె ఈ నెల 21న తన ఇంట్లోనే శ్రావణికి అబార్షన్ చేసింది. తర్వాతి తోరు శ్రావణికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ ట్రీట్ మెంట్ తీసుకుంటూ శనివారం తెల్లవారుజామున శ్రావణి చనిపోయింది. భర్త భాస్కర్ గౌడ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. ఏఎన్ఎం అనసూయ, ఆర్ఎంపీ రచ్చ శ్రావణ్ కుమార్ ను ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. అబార్షన్ కు ప్రోత్సహించిన మృతురాలి తల్లి శోభ, స్కానింగ్ చేసిన డయగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకుడు ప్రవీణ??పరారీలో ఉన్నారని జనగామ సీఐ సత్యానారాయణ రెడ్డి తెలిపారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# తెలంగాణలో ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్!

**మన దునియా,హైదరాబాద్:జులై 28**




తెలంగాణలో ఫ్యామిలీ రిజిస్టర్ తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది రేషన్ కార్డుల డేటా ఆధారంగా దీన్ని తయారు చేయనుం ది, ప్రజలకు ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కూడా ఇవ్వాలని నిర్ణయించింది మీసేవ ద్వారా వీటిని ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది వివిధ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసేటప్పుడు ఎదుర య్యే ఇబ్బందులను తొలగించే ప్రక్రియలో భాగమే ఈ విధానం సమాజంలోని ప్రతీ కుటుంబానికి సంబం ధించిన అధికారిక వివరాలను ఒకే చోట పొందు పరిచేలా,ప్రతి కుటుంబానికి 'ఫ్యామి లీ రిజిస్టర్ సర్టిఫికెట్' జారీ చేయనున్నట్లు ప్రభుత్వం అధికారి కంగా వెల్లడించింది.

# లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గోలి రాము.. ఘన సన్మానంతో అభినందనలు



**ఖానాపూర్ ఆర్సి మన దునియా,జన్నారం;జూలై 28:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన గోలి రాము ని పలువురు ప్రముఖులు, మిత్రులు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సత్కరించడంతో పాటు "గంగాదేవి" పుస్తకాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, గోలి రాము సమాజ సేవ పట్ల అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు గోలి రాముకు పుష్పగుచ్ఛాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్ట్..!

**మన దునియా,హైదరాబాద్: జులై 28**



పరారీలో ఉన్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అరెస్టయ్యారు. మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉదయ్ కృష్ణారెడ్డిని మిర్యాలగూడలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండురోజులుగా గాలిస్తున్న పోలీసులు మంగళవారం ఆయనను అరెస్ట్ చేశారు. దాంతో, బాధితురాలి ఫిర్యాదుపై ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు.మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. గత రెండు రోజులుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఆయన మంగళవారం మిర్యాలగూడలో అరెస్టయ్యారు. ఉదయ్ కృష్ణారెడ్డిని హైదరాబాద్ తీసుకొచ్చి స్టేట్‌మెంట్ రికార్డు చేయనున్నారు పోలీసులు. హైదరాబాద్ అకాడమీలో తోటి మహిళా ట్రైనీ ఐపీఎస్‌పై లైంగిక వేధింపుల కేసులో ఇరుక్కున్నారు ఉదయ్ కృష్ణారెడ్డి. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉదయ్ కృష్ణారెడ్డి స్టేట్‌మెంట్ రికార్డ్ చేసేందుకు ప్రయత్నించగా.. ఆయన అందుబాటులో లేరు. హైదరాబాద్‌లోని రెండు అడ్రస్‌ల్లోనూ ఆయన కనిపించలేదు. గత 4 రోజులుగా ఉదయ్ కృష్ణారెడ్డికి నోటీసులు ఇచ్చేందుకు ప్రయత్నించిన పోలీసులు.. చివరకు ఆయన పరారీలో ఉన్నారని నిర్ధారించుకున్నారు. ఆయన కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు ఆయన మిర్యాలగూడలో పోలీసులకు చిక్కారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కంప్యూటర్ తరగతుల ప్రారంభం

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



ఆలూర్ మండలం దేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఇందుమతి, ఉజ్వల ట్రస్ట్ ప్రతినిధి మినీ శ్రీకాంత్ పాఠశాలను సందర్శించి ప్రత్యేక కంప్యూటర్ క్లాసుల ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా కంప్యూటర్ పరిజ్ఞానం సాధించేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఇతర లోటుపాట్లు ఏవైనా ఉంటే తమ ఉజ్వల ట్రస్ట్ ద్వారా , సాధ్యమైనంత మేర సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తరువాత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కంప్యూటర్ విద్యలో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**మన దునియా,వరంగల్ జిల్లా: జులై 28**



వరంగల్ జిల్లా ప్రత్యేక ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరిన్ని అవకాశాలు కల్పించడంతో పాటు, ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ప్రశ్నించారు. ప్రధానంగా వరంగల్ నుంచి చేనేత, వస్త్ర ఉత్పత్తులు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి? ఎగుమతిదారులకు అందించిన ఆర్థిక సహాయం, మార్కెటింగ్ మద్దతు, నాణ్యత ధ్రువీకరణ, అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశానికి చేపట్టిన కార్యక్రమాలు ఏమిటి? అని లోక్‌సభలో ప్రశ్న లేవనెత్తారు.ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద వరంగల్ ఉత్పత్తులకు ఎగుమతుల పరంగా విశేష అవకాశాలు ఉన్నాయని లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. డిస్ట్రిక్ట్స్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్స్ కార్యక్రమం కింద వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్ జిల్లాల్లో టెక్స్‌టైల్స్, వరంగల్ చేనేత తివాచీలు, గార్మెంట్లు, మామిడి, బియ్యం, మొక్కజొన్నలను ఎగుమతి సామర్థ్యం కలిగిన ప్రధాన ఉత్పత్తులుగా గుర్తించినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా ఎగుమతుల వృద్ధికి రూ.25,060 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 'ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ మిషన్'ను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. వాణిజ్య రుణాలు, వడ్డీ రాయితీలు, క్రెడిట్ గ్యారంటీలు, నాణ్యత ప్రమాణాలు, బ్రాండింగ్, ప్యాకేజింగ్, లాజిస్టిక్స్, అంతర్జాతీయ మార్కెట్ యాక్సెస్ వంటి అంశాల్లో ఎగుమతిదారులకు మద్దతు అందించనున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ ప్రత్యేకత కలిగిన ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే తన లక్ష్యమని తెలిపారు. వరంగల్ రైతులు, చేనేత కార్మికులు, చిన్న పరిశ్రమలకు ప్రపంచ మార్కెట్లలో అవకాశాలు పెరిగేలా పార్లమెంట్ వేదికగా నిరంతరం తన గళం వినిపిస్తానని పేర్కొన్నారు.

# న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి వినతిపత్రం అందజేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**రహదారి మౌలిక వసతుల బలోపేతానికి కేంద్ర సహకారం కోరిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 28**



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న కీలక రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపడంతో పాటు జాతీయ రహదారిపై అసంపూర్తిగా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరుతూ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారు మంగళవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లాలోని కరుణాపురం నుండి పెద్ద పెండ్యాల, నర్సింగరావుపల్లి, ఎలుకుర్తి, ధర్మసాగర్ మండల హెడ్‌క్వార్టర్, దేవునూర్, సోమ దేవరపల్లి, దామెర, ఎల్కతుర్తి మండల హెడ్‌క్వార్టర్ వరకు ఉన్న రోడ్డును విస్తరించి బలోపేతం చేయాల్సిన అవసరాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఈ రోడ్డు హైదరాబాద్ నుండి కరీంనగర్, సిద్ధి పేటకు వెళ్లే వాహనాలు వరంగల్ వెళ్లే అవసరం లేకుండా 163, 563 జాతీయ రహదారులను అనుసంధానించే కీలక మార్గమని, వేలాది మంది ప్రజలు, రైతులు, విద్యార్థులు, వ్యాపార వర్గాలు నిత్యం వినియోగిస్తున్నారని వివరించారు. పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.అలాగే యాదాద్రి--వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163) నాలుగు లైన్ల విస్తరణ సమయంలో పలు గ్రామాల్లో నిర్మించిన సర్వీస్ రోడ్ల మధ్య మిగిలిపోయిన లింకులను పూర్తి చేయాలని కోరారు. నిడిగొండ, రఘునాథపల్లి, చాగల్, ఘన్‌పూర్ స్టేషన్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల పరిధిలో సర్వీస్ రోడ్లు ఉన్నప్పటికీ వాటి మధ్య అనుసంధానం లేకపోవడంతో స్థానిక ప్రజలు ప్రధాన రహదారినే వినియోగించాల్సి వస్తోందని తెలిపారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలతో పాటు ప్రమాదాల ముప్పు కూడా పెరుగుతోందని వివరించారు. అవసరమైన భూమి ఇప్పటికే సేకరించిన నేపథ్యంలో మిగిలిన లింకుల నిర్మాణానికి వెంటనే ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర రోడ్డు మరియు మౌలిక సదుపాయాల నిధి (సీఆర్ఐఎఫ్) 2025--26 కింద తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు రహదారి అభివృద్ధి పనులకు ఆమోదం తెలపాలని కోరారు. నర్సంపేట--నందిగామ రహదారి విస్తరణ, భట్టుపల్లి--హంటర్ రోడ్ మార్గ అభివృద్ధి పనులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలైతే గ్రామీణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు.వరంగల్ పార్లమె ంట్ నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక అవసరాలకు సంబంధించిన ఈ ప్రతిపాదనలను సానుకూ లంగా పరిశీలించి త్వరితగతిన ఆమోదం తెలపాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. వినతులను సానుకూలంగా పరిశీలిస్తా మని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

# ఇక మార్కెట్లో కొత్త నోట్లు.. చిరగవు, తడవవు.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

**మన దునియా,న్యూఢిల్లీ:జులై 28**

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.ప్లాస్టిక్‌ను పోలి ఉండే పాలిమర్ కరెన్సీ నోట్లు త్వరలో భారతదేశంలో చలామణిలోకి రావచ్చు. క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం రూ.10, రూ.20 డినామినేషన్లలో 10 కోట్ల పాలిమర్ కరెన్సీ నోట్లను జారీ చేయాలన్న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారతదేశంలో పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా ఇది మొదటి ప్రధాన అడుగుగా పరిగణించవచ్చు. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్‌బిఐ ప్రారంభంలో ఈ నోట్లను పరిమిత స్థాయిలో జారీ చేస్తుందని తెలిపారు. భారతదేశంలోని విభిన్న వాతావరణ, వినియోగ పరిస్థితులలో వాటి మన్నికను, వినియోగాన్ని పరీక్షించడమే ఈ ప్రయోగం ఉద్దేశ్యం. ఈ ప్రయోగం విజయవంతమైతేనే, వాటిని భారీస్థాయిలో జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటారు.

పాలిమర్ నోట్లు ఎందుకు ప్రత్యేకమైనవి?

సాధారణ కాగితపు నోట్ల కంటే పాలిమర్ నోట్లు బలంగా, ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని ఆర్‌బిఐ భావిస్తోంది. అవి అంత సులభంగా చిరగవు, అలాగే నీరు, మురికి పట్టవు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో పాలిమర్ నోట్లు ఇప్పటికే వాడుకలో ఉన్నాయి. సాంప్రదాయ నోట్ల కంటే వీటి మన్నిక ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది ఆర్బీఐ. అందువల్ల నగదు ఇప్పటికీ విస్తృతంగా వాడుకలో ఉన్న భారతదేశం వంటి దేశాలలో ఈ నోట్లు మరింత ప్రభావవంతంగా నిరూపించుకోగలవు.

కాగితపు నోట్లను నిలిపివేస్తారా?

ప్రభుత్వం ఈ విషయంపై ఉన్న ఆందోళనలను తోసిపుచ్చింది. ప్రస్తుతానికి కాగితపు కరెన్సీని నిలిపివేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి స్పష్టంగా తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాగితపు కరెన్సీతో పాటు పాలిమర్ నోట్లు కూడా చలామణిలో కొనసాగుతాయి. దీని అర్థం ప్రజలు తమ వద్ద ఉన్న కాగితపు కరెన్సీని మార్చుకోవాల్సిన అవసరం ఉండదు.

డిజిటల్ చెల్లింపులపై తక్షణ ప్రభావం ఉండదు:

పాలిమర్ నోట్ల ప్రవేశం డిజిటల్ చెల్లింపులపై ఏదైనా ప్రభావం చూపుతుందా లేదా అని చెప్పడం తొందరపాటు అవుతుందని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. ఈ నోట్లు క్రమం తప్పకుండా చలామణిలోకి వచ్చిన తర్వాతే దీనిపై సరైన అంచనా వేయడం సాధ్యమవుతుంది. నగదు, డిజిటల్ చెల్లింపులు ఒకదానికొకటి పూరకంగా ఉంటాయని, భవిష్యత్తులోనూ కలిసి కొనసాగుతాయని కేంద్ర బ్యాంకు విశ్వసిస్తోంది.క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే, రాబోయే సంవత్సరాల్లో భారతీయులు తమ పర్సులలో సాంప్రదాయ కాగితపు నోట్లతో పాటు కొత్త పాలిమర్ నోట్లను కూడా చూడవచ్చు. దీనివల్ల నోట్ల మన్నిక పెరిగి, తరచుగా మార్చుకోవాల్సిన అవసరం తగ్గుతుంది.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
జులై । బుధవారం । 29 । 2026



# 24 గంటల ప్రవాస్ యోజనలో భాగంగా తీగరాజుపల్లిలో బీజేపీ రాష్ట్ర నాయకుడు డా. సిరంగి సంతోష్ కుమార్ పర్యటన





**సంగెం, మన దునియా జూలై 28:**

బీజేపీ చేపట్టిన 24 గంటల ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్ కుమార్ సంగెం మండలంలోని తీగరాజుపల్లి . గావిచర్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (SIR) కార్యక్రమంపై స్థానిక ప్రజలు, పార్టీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంగెం మండల అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి, మైనారిటీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి రహమతుల్లా, జిల్లా కౌన్సిల్ మెంబర్ బుట్టి కుమారస్వామి ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు వేల్పుల ఎల్లయ్య బిజెపి గౌడ సెల్ మండల కన్వీనర్ భయగాని ఎల్ల గౌడ్ పోలింగ్ బూత్ అధ్యక్షులు రావుల రాజేష్ నల్ల వెంకటేష్ బాష్పాక్ అశోక్ గూడా ఉమేందర్ మండల కార్యదర్శి గూగులోతు అనిల్, మండల ఉపాధ్యక్షులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు హింగ్య మురళి మండల పార్టీ ఉపాధ్యక్షులు బండ్లోజి నరసింహ చారి ఓబిసి మోర్చా జిల్లా నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ సమస్యలపై కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి

**దళిత బంధు రెండో విడత విడుదల చేయాలి -- రైతులకు సాగునీరు అందించాలి -- దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మతు చేయాలి**

**మన దునియా -- హుజూరాబాద్:**



హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దళిత బంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేసి అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి కన్నెపల్లి పంపుల ద్వారా అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, నందిమేడారం, మిడ్ మానేరు వరకు సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని, కాల్వల ప్రాజెక్టులకు మరమ్మతులు చేపట్టి రైతులకు నీటి సమస్య లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఇసుక లారీల రాకపోకలతో హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాల ప్రధాన రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు సురక్షిత రవాణా కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గంలోని ఇతర అభివృద్ధి, ప్రజా సమస్యలను కూడా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే, ప్రజల హక్కుల సాధన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తూ పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.

# అధికారులందరూ అభివృద్ధే లక్ష్యంగా కలిసికట్టుగా పని చేయాలి






**మన దునియా ,వాజేడు, జూలై 28**

వాజేడుమండల స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఇందిరమ్మ ఇల్లు మెషిన్ భగీరథ అంగన్వాడి వ్యవసాయం అటవీశాఖ గ్రామపంచాయతీ అభివృద్ధి ఆసుపత్రుల్లో వైద్యం పశువుల వైద్యం ఇంకుడు గుంతలు రోడ్లు తదితర అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు నూతనంగా పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి శుభ్రమైన నీటిని అందించేలా పనులు సేపడతామని అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జలసిరి పథకంలో ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా నిర్మించుకోవాలని వర్షపు నీటిని వోడిచి పట్టి భూగర్భ జలాలు పెంచాల్సిన అవసరం అందరికీ ఉందని అధికారులు సమన్వయంతో పనిచేయాలి ప్రజలే మనకు లక్ష్యం అని ఎమ్మెల్యే అధికారులకు పిలుపునిచ్చారు గ్రామాల్లో విలేజ్ ప్రొఫైల్ ను పంచాయతీ కార్యదర్శులు వెంటనే తయారుచేసి ఎంపీడీవోకు అందజేయా లని సూచించారు మండల స్థాయి సమీక్ష సమావేశంలో డిఆర్డిఏ పిడి ,డి సి ఓ ,రామ్, మోహన్ రావు ,మండల స్థాయి అధికారులు ఎంపీడీవో కృపాకర్ ఎం పి ఓ పంచాయతీ కార్యదర్శి సర్పంచులు పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు

# ముదిరాజులపై తప్పుడు కేసులు నమోదు చేయడం సరికాదు.

**మత్స్య సంపదను దోచుకుని ముదిరాజ్ మత్స్యకారులకు తీవ్ర నష్టం చేస్తున్నారు.**
**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్**

**మన దునియా,హనుమకొండ జిల్లా:జులై 28**




రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ముదిరాజ్ జాతి బిడ్డలపై తప్పుడు కేసులు ప్రధానంగా ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేస్తూ,ముదిరాజ్ మత్స్య సంపదను దోచుకోవడం సరికాదని మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ )వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా హనుమకొండలోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గంలోని పేదలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఎస్సీ ఎస్టీ చట్టాన్ని కొంతమంది స్వార్థం కోసం దుర్వినియోగం చేస్తున్నారని,అలాంటి వారిపైనే తిరిగి కేసు లు నమోదు చేయాలని, రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజ్ మత్స్యకారుల వృత్తి చేపలు పట్టడమేనని అలాంటి జీవనోపాధిగల మత్స్య సంపదను దోచుకోవడం సరైనది కాదని ప్రభుత్వం ఇలాంటి సంఘటనలపైన దృష్టి సారించి నిజా నిజాలు తెలుసుకొని విచారణ చేయాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పోలుదాసరి రాము ముదిరాజ్, నందిపాక మొగిలి,గంగరబోయిన కిరణ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ,బొల్లి భాను ప్రకాష్,బొల్లి ఆశ్రిత్ కుమార్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# యువత మత్తుకు బానిసలు కావద్దు: ఏసీపీ మడత రమేష్!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:జులై 28**



యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సమాజంలో డ్రగ్స్, గంజాయిని నిర్మూ లించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయా లని రామగుండం ఏసిపి మడత రమేష్ అన్నారు. మంగళ వారం పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్లలో మత్తు పదా ర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మడత రమేష్ మాట్లాడుతూ.. నిన్న రాత్రి మంథనిలోని తమ్మ చెరువు కట్టపై ముగ్గురు యువకులు అనుమానాస్పదంగా కనిపించారు. పెట్రో లింగ్ లో భాగంగా కానిస్టేబుల్స్ వారిని విచారించాగా వారి వద్ద టాబ్లెట్లు, సిరం జీలు లభించాయి. వారికి గంజాయి సేవించే అలవాటు ఉందని, అది లభించ కపోవడంతో మత్తు కొరకు మెడికల్ షాప్ లో కొన్ని టాబ్లెట్లను కొనుగోలు చేసి వాటిని నీటిలో కలిపి ఇంజక్షన్ ద్వారా తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయి విచారణ చేస్తామని ఏసిపి తెలిపారు. అక్రమంగా మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినమైన శిక్షలు అమలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మత్తు పదార్థాలకు బానిస లైన యువకుల తల్లి దండ్రులకు గంజా యి, డ్రగ్స్ అలవాటు పడితే జరిగే అనర్థా లపై అవగాహన కల్పించారు. మెడికల్ షాప్ యజమానులు ప్రిస్క్రిప్షన్ లేకుండా మైనర్లకు, అనుమాని తులకు టాబ్లెట్స్ ఇవ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ బుద్దే స్వామి, ఎస్సై సందీప్ కుమార్, పోలీసులు తదితరు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక వాగు బ్రిడ్జిని సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**మన దునియా ,వాజేడు ,జులై 28**



28 -07 -26 భద్రాచలం నియోజకవర్గం వాజేడు మండలంలోని చీకుపల్లి దగ్గర ఇసుక వాగు బ్రిడ్జి పనులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరిశీలించారు పరిశీలన అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి ఇసుక వాగు బ్రిడ్జి సంబంధించిన పనులు అవసరమైన అంతా తొందరగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినంతగా వర్క్ స్పీడ్ గా నడపాలని లోతట్టు ప్రాంతమైన ఇసుక వాగు బ్రిడ్జి గోదారి ప్రాంతంలో ఉన్నది కనుక ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అతి తొందరగా పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని అన్నారు వారితో పాటు సర్పంచులు ఉప సర్పంచ్ లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పేకాట స్థావరాలపై చీతా ఫోర్స్ వరుస దాడులు పలువురు అరెస్ట్




**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

పేకాట స్థావరాలపై చీతా ఫోర్స్ వరుస దాడులకు పాల్పడుతోంది. పక్కా సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకుంటున్న పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకుంటున్నారు. నాల్గో టౌన్ పరిధిలో..నగరం నిజామాబాద్ 4వ టౌన్ పరిధిలోని మార్కండేయ గుడి వద్ద ఓ ఇంట్లో సోమవారం అర్ధరాత్రి పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు చీతాఫోర్స్? దాడి చేసింది. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సిబ్బంది రూ.47,350, ఏడు సెల్?ఫోన్లను సైతం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని తదుపరి చర్యల నిమిత్తం నాలుగో టౌన్ ఎస్?హెచ్?వో సతీష్?కు అప్పజెప్పారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎక్కడైనా పేకాట ఆడుతున్నట్టుగా సమాచారం తెలిస్తే డయల్? 100కు, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని వారిపై వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## పలువురు ఏఎస్సైలకు ప్రమోషన్?

**నిజామాబాద్ మన దునియా ప్రతినిధి:**




బాసర జోన్ పరిధిలో పలువురు ఏఎస్సైలకు ప్రమోషన్ లభించింది. ఈ మేరకు జోన్--2 ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 18 మందికి పదోన్నతి కల్పించారు.నిజామాబాద్ కమిషనరేట్? పరిధిలో పని చేస్తున్న ఏఎస్సై జాన్సన్ ఎస్సైగా పదోన్నతి పొందారు. ఆయనను నిజామాబాద్ మెడికల్ గ్రౌండ్స్‌కు నియమించారు. జి రాజేశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్, ఎ శ్రీనివాస్‌రెడ్డి, బి సాయిలు, ఎండీ లాయక్ అలీ, డి చిన్న గంగారాం, ఎస్‌కే గఫార్, కె బాబు, పి శంకర్, డి రేణుక పదోన్నతి పొందారు. వీరికి బాసర జోన్ పరిధిలోని నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, ఆదిలాబాద్ జిల్లాల్లో పోస్టింగ్ ఇచ్చారు.

**ఇతర జిల్లాల్లో..**

ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఏఎస్సైలు అనిత, గంగాధర్, నిర్మల్ జిల్లాకు చెందిన కె లక్ష్మణ్, జగిత్యాలకు జిల్లాకు చెందిన మహ్మద్ జమీల్ అహ్మద్, మహ్మద్ అలీముద్దీన్, కొడిమ్యాల వెంకటేశ్వర్లు, శ్యామ్‌రావు నర్సింగ్‌రావు ఎస్సైలుగా ప్రమోషన్ పొందారు.

## అందాలను ఆరబోస్తు ఉరకలేస్తున్న బోగత జలపాతం

**మన దునియా, వాజేడు, జులై 28**



వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలోని తెలంగాణ బొగత జలపాతం ఇటీవలే కురిసిన వర్షాలతో అందాల అరబోస్తూ పర్యాటకులను ఆనందింప చేస్తుంది బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో చతిస్గఢ్ అడవుల్లో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షా నికి జలపాతం లోకి నీరు ఉద్రిక్తంగా చేరింది ఎత్తైన కొండపై నుండి పాలనూరుగు వాళే జారుతున్న జలపాతం దృశ్యాన్ని చూడటానికి కనువిందు చేస్తుంది. జలపాతం అందాలని తిలకించేందుకు హైదరాబాదు వరంగల్ ఖమ్మం పాలు రాష్ట్రాల నుండి పర్యాటకులు పెద్ద సంఖ్యలు తరలివస్తున్నారు జలపాతం వద్ద సెల్ఫీలు దిగుతూ వీడియోలు తీస్తూ సందడి చేశారు ప్రకృతి అందాలకు మంత్రముగ్ధులైన పర్యాటకులు బొగత జ్ఞాపకాలని కెమెరాల్లో బంధించారు జలపాతాన్ని పర్యటకులు విశేషంగా ఆకర్షి స్తున్నారు

## చెరుకూరు దగ్గర 163 జాతీయ రహదారిపై డ్రైనేజీలో ఇరుక్కుపోయిన లారీ

**మన దునియా, వాజేడు, జూలై 28**




ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామం వద్ద 163 హైవే జాతీయ రహదారిపై లోడ్ తో వస్తున్న లారీ సైడ్ డ్రైనేజీలో ఇరుక్కుపోయింది సంవత్సరాల తరబడి హైవే రోడ్డును వర్కు చేయడం వలన బాగా గుంతలుగా మారి కాంటాక్ట్ ర్ ఇష్ట రాజ్యాంగా రోడ్డుని వేయడంతో ప్రమాదానికి గురైనట్టు ప్రజలు అంటున్నారు హైవేను స్టార్ట్ చెసిసంవత్సరం గడుస్తున్న ఇంకా పని పూర్తి కాకపోవడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు పనుల వలన ప్రమాదాలకు గురై ఉన్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోగ్యం విషమం!

**వెంటిలేటర్‌పై చికిత్స.. స్పందించని నాడీ వ్యవస్థ!**

**మన దునియా,హైదరాబాద్:జులై 28**



హైదరాబాద్: నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి (54) ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది.ప్రస్తుతం ఆయన సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రి అడ్వాన్స్‌డ్ క్రిటికల్ కేర్ యూనిట్‌లో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ జి.విజయ్‌కుమార్ మంగళవారం హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.పెద్ది సుదర్శన్‌రెడ్డి తొలుత వరంగల్‌లోని రోహిణి ఆసుపత్రిలో చేరారు. ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డకట్టడం (పల్మనరీ ఎంబోలిజం) కారణంగా రక్తపోటు తీవ్రంగా పడిపోయి,గుండె స్పందన నిలిచినట్లు వైద్యులు తెలిపారు.దాదాపు 45 నిమిషాలపాటు సీపీఆర్, ఏసీఎల్ఎస్ పద్ధతుల్లో అత్యవసర చికిత్స అందించి గుండె స్పందనను పునరుద్ధరించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం యశోద ఆసుపత్రికి తరలించారు.క్రిటికల్ కేర్, పల్మనాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ విభాగాల నిపుణులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. వెంటిలేటర్ స్వల్ప మద్దతుతో శ్వాసక్రియ, రక్తపోటు కొనసాగుతున్నప్పటికీ, సుదీర్ఘంగా గుండె స్పందన నిలిచిపోవడంతో నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఈఈజీ, ఎంఆర్ఐ,టీసీడీ పరీక్షల్లో మెదడుకు ఆక్సిజన్ అందక ఏర్పడిన నష్టం గుర్తించినట్లు తెలిపారు.శబ్దం,స్పర్శకు ఆయన స్పందించడం లేదన్నారు.వైద్య ప్రమాణాల ప్రకారం బుధవారం 72 గంటల న్యూరో అసెస్‌మెంట్ నిర్వహించి మెదడు పనితీరును మరోసారి అంచనా వేయనున్నట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నాయి.

## ఆకస్మిక తనిఖీ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిపి .సాయి చైతన్య





**ఇన్వెస్టిగేషన్ లో టెక్నాలజీ ని ఉపయోగించుకోవాలి**
**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ప్రతీ కేసు ఇన్వెస్టిగేషన్ లో ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని, పద్ధతులను పోలీస్ సిబ్బంది ఉపయోగించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. మంగళవారం సీపీ టౌన్ 3 పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్ ను క్షుణ్ణంగా తనిఖీ లు నిర్వహించారు. పోలీస్ విభాగము నిర్విరామముగా నిర్వహిస్తున్న పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు అందజేశారు. టౌన్ 3 పోలీస్ స్టేషన్ పరిధిలోని రికార్డ్ లను పరిశీలిస్తూ, అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచనలు చేశారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాల జరుగుతున్నాయని, సైబర్ క్రైమ్స్ గురించి వివిధ పాఠశాలలు, కళాశాలలో, సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలన పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కాలనీలల్లో పోలీస్ ఆఫీసర్ విధులు నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై కాలనీలలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేసి, ఆ కాలనీలల్లో ఉన్నటువంటి సమాచారము తమపై స్థాయి అధికారులకు ఎల్లప్పుడూ చేరవేయాలి అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ నిజామాబాద్ నగరంలో ఉన్నందున వేరే ప్రాంతాలనుండి ఇక్కడికి వచ్చి వెళ్లే వారిపై నిఘా వ్యవస్థ పటిష్ట పరిచి చుట్టూ ప్రక్కల పోలీసు సిబ్బందితో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని ఆదేశాలు జారిచేసారు. ప్రతి రోజు ట్రాఫిక్ సమస్య అధిగమించడానికి ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేయాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలు సూచనలు చేశారు. సులభమార్గంలో అధిక డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్, ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ, సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎల్లప్పుడూ చైతన్యవంతులను చేయాలని, అన్ని ప్రాంతాలలో డ్రగ్స్ వాడకం నిషేధం అని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది 24X7 తమ హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, సిబ్బంది ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ హెల్త్ చెకప్ చేయించుకోవాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.సీపీ వెంట నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ యాదవ్, టౌన్ సిఐ శ్రీనివాస్ రాజ్, టౌన్ 3 ఎస్.ఐ హరిబాబు ఎ. హరిబాబు, ఎస్.ఐ.2 నారాయణ మరియు సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు .

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# శిలాఫలకాలపై పేర్లు, స్టాండింగ్ కమిటీల్లో వైస్ చైర్మన్ హోదా ఇవ్వాలని వినతి







**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచ్లకు గౌరవ వేతనం కల్పించాలని, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల శిలాఫలకాలపై వారి పేర్లు కూడా చేర్చాలని రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం డిమాండ్ చేసింది. రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు వికార్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉప సర్పంచ్లు మంగళవారం జిల్లా సమీకృత భవన సముదాయంలో డీఆర్ఎకు పరిపాలన, వారదర్శకత, సమిష్టి బాధ్యతను గ్రామ పాలనలో కీలక పాత్ర పోషిస్తున్న ఉప సర్పంచ్లకు గౌరవ వేతనం కల్పించాలని, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల శిలాఫలకాలపై వారి పేర్లు కూడా చేర్చాలని రాష్ట్ర ఉప సర్పంచ్ల ఫోరం డిమాండ్ చేసింది. రాష్ట్ర ఉప సర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షులు వికార్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉప సర్పంచ్లు మంగళవారం జిల్లా సమీకృత భవన సముదాయంలో డీఆర్ఎకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ప్రజాస్వామ్య పరిపాలన, పారదర్శకత, సమిష్టి బాధ్యతను పెంపొందించేందుకు ఉప సర్పంచ్లకు మరిన్ని అధికారాలు కల్పించాలని కోరారు. పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం సర్పంచ్ గైర్హాజరైనప్పుడు, పదవి ఖాళీ అయినప్పుడు లేదా విధులు నిర్వహించలేని పరిస్థితుల్లో ఉప సర్పంచ్కు సర్పంచ్ అధికారాలను వినియోగించే హక్కు కల్పించబడిందని వారు గుర్తు చేశారు. ఈ విధానం ద్వారా గ్రామ పంచాయతీల్లో అవినీతి నియంత్రణ, బాధ్యతాయుత పాలన, ప్రజాధనం సక్రమ వినియోగం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు కూడా ప్రజల చేత వినియోగం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులేనని, ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, పంచాయతీ పరిపాలనలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అయితే వారు అందిస్తున్న సేవలకు తగిన గౌరవం, పారితోషికం లేకపోవడం బాధాకరమన్నారు. ఉప సర్పంచ్లకు నెలకు రూ.5,000, వార్డు సభ్యులకు రూ.3,000 చొప్పున గౌరవ వేతనం ప్రభుత్వం అందించాలని రాష్ట్ర ఫోరం తరఫున విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామ పంచాయతీ తీర్మానాల పత్రాలపై ఉప సర్పంచ్లకు సంతకం చేసే హక్కు కల్పించాలని కోరారు. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల శిలాఫలకాలపై ఉప సర్పంచ్ల పేర్లు చేర్చాలని, మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలకు వారిని కూడా ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీల్లోని వివిధ స్టాండింగ్ కమిటీలలో సర్పంచ్ను చైర్మన్గా గుర్తించినట్లే, ఉప సర్పంచ్ను వైస్ చైర్మన్గా గుర్తించాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్లకు ఎంత బాధ్యత ఉందో ఉప సర్పంచ్లకు కూడా అంతే బాధ్యత ఉందని పేర్కొం టూ, వారికి తగిన అధికారాలు, గౌరవ పేర్కొం టూ, వారికి తగిన అధికారాలు, గౌరవ వేతనం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మహేష్తో పాటు జిల్లాలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్లు, నాయకులు పాల్గొన్నారు.

# టీమిండియాకు గుడ్ బై చెప్పిన టెన్ డెస్కాటే.. మళ్లీ కేకేఆర్ గూటికి!

టీమిండియా సహాయక కోచ్ పదవి నుంచి తప్పుకున్న ర్యాన్ టెన్ డెస్కాటే

రెండేళ్ల కాంట్రాక్ట్ ముగియడంతో కీలక నిర్ణయం

తిరిగి ఐపీఎల్ ఫ్రాంచైజీ కేకేఆర్లో చేరనున్న డెస్కాటే

గంభీర్ హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టాక జట్టులోకి వచ్చిన డెస్కాటే


ఇతని హయాంలో పరిమిత ఓవర్ల క్రికెట్లో విజయాలు.. టెస్టుల్లో పరాజయాలు



భారత క్రికెట్ జట్టు సహాయక కోచ్గా వ్యవహరిస్తున్న ర్యాన్ టెన్ డెస్కాటే తన పదవి నుంచి తప్పుకున్నాడు. ఇంగ్లండ్తో పరిమిత ఓవర్ల సిరీస్ ముగిసిన వెంటనే అతడు ఈ నిర్ణయం తీసుకున్నాడు. దీంతో భారత జట్టుతో అతడి రెండేళ్ల బంధం ముగిసింది. త్వరలోనే డెస్కాటే ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) కోచింగ్ బృందంలో చేరనున్నట్లు సమాచారం. ఈఎస్పీఎన్ క్రిక్ఇన్ఫో కథనం ప్రకారం, ఇంగ్లండ్ పర్యటనలో ఉండగానే టెన్ డెస్కాటే తన నిర్ణయాన్ని బీసీసీఐకి తెలియజేశాడు. ఇంగ్లండ్తో జరిగిన టీ20, వన్డే సిరీస్లలో భారత్ ఓటమి పాలైన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. 2024 జులైలో భారత జట్టుతో చేరిన డెస్కాటే కాంట్రాక్ట్ ఈ నెలతో ముగిసింది. 2024 టీ20 ప్రపంచకప్ తర్వాత రాహుల్ ద్రవిడ్ స్థానంలో గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్గా బాధ్యతలు చేపట్టాడు. గంభీర్కు అత్యంత నమ్మకస్తుడిగా పేరున్న నెదర్లాండ్స్ మాజీ కెప్టెన్ డెస్కాటేను అసిస్టెంట్ కోచ్గా నియమించారు. జట్టులో బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాలలో అతడు కీలక సేవలు అందించాడు. అతడి హయాంలో భారత జట్టు 2025 ఆసియా కప్, 2026 టీ20 ప్రపంచకప్లను గెలుచుకుంది. అయితే, ఇదే సమయంలో టెస్టు ఫార్మాట్లో మాత్రం జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోల్పోవడమే కాకుండా, స్వదేశంలో న్యూజిలాండ్ (3-0), దక్షిణాఫ్రికా (2-0) జట్ల చేతిలో సిరీస్లు ఓడిపోయింది. టెన్ డెస్కాటేకు కేకేఆర్తో దశాబ్దానికి పైగా అనుబంధం ఉంది. ఆటగాడిగా 2012, 2014లలో కేకేఆర్ టైటిల్ గెలిచిన జట్టులో అతడు సభ్యుడు. ఆ తర్వాత 2022 నుంచి 2024 వరకు ఫీల్డింగ్ కోచ్గా కూడా పనిచేశాడు. ఇప్పుడు మళ్లీ అదే జట్టులోకి చేరనున్నాడు.

# నా బౌలింగ్ను ఐసీసీ క్లియర్ చేసింది.. అయినా అవుటైనప్పుడల్లా వేధిస్తున్నారు: పాక్ స్పిన్నర్

పాకిస్థాన్ మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీఖ్, తన బౌలింగ్లో అవుటైన ప్రతిసారీ బ్యాటర్లు తన బౌలింగ్ యాక్షన్ను ప్రశ్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ఇలాంటివి పునరావృతం కాకుండా అంపైర్లు, మ్యాచ్ రిఫరీలు చర్యలు తీసుకోవాలని కోరాడు. ప్రస్తుతం ఇంగ్లండ్లో జరుగుతున్న 'ది హండ్రెడ్' లీగ్లో బర్మింగ్హామ్ ఫీనిక్స్ తరఫున ఆడుతున్న ఉస్మాన్, ట్రెంట్ రాకెట్స్ బ్యాటర్ టిమ్ డేవిడ్ను అవుట్ చేశాడు. ఆ సమయంలో డేవిడ్, ఉస్మాన్ యాక్షన్ను తప్పుబడుతూ నో బాల్ కోసం సైగ చేయడం వివాదానికి దారితీసింది. ఈ ఘటనపై ఉస్మాన్ స్పందిస్తూ.. "బౌలింగ్ యాక్షన్ సక్రమంగా ఉందో లేదో చూడాల్సింది అంపైర్లు, మ్యాచ్ రిఫరీలు. ఆ పని చేయడం బ్యాటర్లది కాదు. అంపైర్ నన్ను బౌలింగ్ చేయడానికి అనుమతించారంటే నా యాక్షన్ నిబంధనల ప్రకారమే ఉందని అర్థం. కానీ, అవుటైన ప్రతి బ్యాటర్ ఇలా చేయడం బాధ కలిగిస్తోంది" అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదని ఉస్మాన్ గుర్తుచేశాడు. "దుబాయ్లో జరిగిన ఇంటర్నేషనల్ టీ20 లీగ్లో ఇంగ్లండ్ ఆటగాడు టామ్ బాంటన్ కూడా ఇలాగే ప్రవర్తించాడు. అప్పుడు అతడిని అవుట్ చేశాక నా అసహనాన్ని స్పష్టంగా తెలియజేశాను. ఈ ఏడాది ఆస్ట్రేలియా ఆల్రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా ఓ టీ20 మ్యాచ్లో నా యాక్షన్ను ప్రశ్నించాడు" అని వివరించాడు. గతంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) సందర్భంగా తన యాక్షన్పై ఫిర్యాదు చేసినప్పటికీ, ఐసీసీ క్లియరెన్స్ ఇచ్చిందని ఉస్మాన్ స్పష్టం చేశాడు. భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా గతంలో ఉస్మాన్ యాక్షన్కు మద్దతుగా మాట్లాడాడు. బంతి వేసేముందు కాసేపు ఆగే అతని యాక్షన్ నిబంధనలకు లోబడే ఉందని, పైగా అలా బౌలింగ్ చేయడం చాలా కష్టమని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. "ఇకనైనా ఇది ఆగాలి. టీ20 క్రికెట్లో స్పిన్నర్లపై ఏమాత్రం దయ చూపరు. అందుకే నా బౌలింగ్లో వైవిధ్యం కోసం చాలా కష్టపడతాను. నా శ్రమను గుర్తించాలి. కానీ, ఇలా అనుమానించడం సరికాదు" అని ఉస్మాన్ తారీఖ్ ఆవేదన వ్యక్తం చేశాడు. 'ది హండ్రెడ్' లీగ్లో అబ్రార్ అహ్మద్ తర్వాత పాకిస్థాన్ నుంచి ఆడుతున్న ఏకైక ఆటగాడు ఉస్మాన్ కావడం గమనార్హం.



# టీమిండియాలో కొత్త ముఖం.. వయసు 33.. ఎవరీ సారాంశ్ జైన్?

భారత క్రికెట్లో పట్టుదల, నిరంతర శ్రమకు ఫలితం ఎప్పటికైనా దక్కుతుందని మరోసారి రుజువైంది. దాదాపు దశాబ్ద కాలంగా దేశవాళీ క్రికెట్లో రాణిస్తున్నా గుర్తింపునకు నోచుకోని మధ్యప్రదేశ్ ఆల్ రౌండర్ సారాంశ్ జైన్, ఎట్టకేలకు 33 ఏళ్ల వయసులో తొలిసారి భారత టెస్టు జట్టు నుంచి పిలుపు అందుకున్నాడు. ఆగస్టులో శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్ల టెస్టు సిరీస్ కోసం ఎంపిక చేసిన జట్టులో సెలక్టర్లు అతనికి చోటు కల్పించారు. ఎడమచేతి వాటం బ్యాటింగ్, కుడిచేతి వాటం ఆఫ్ స్పిన్ బౌలింగ్ చేసే సారాంశ్, టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ను తన ఆరాధ్యుడిగా భావిస్తాడు.

ఎవరీ సారాంశ్ జైన్?

మధ్యప్రదేశ్కు చెందిన సారాంశ్ జైన్ తండ్రి సుబోధ్ జైన్ కూడా మాజీ ఫస్ట్-క్లాస్ క్రికెటర్. తండ్రి స్ఫూర్తితో క్రికెట్లోకి అడుగుపెట్టిన సారాంశ్, 2014లోనే రంజీ ట్రోఫీలో అరంగేట్రం చేశాడు. అయితే, సుదీర్ఘకాలం పాటు జట్టులో స్థానం కోసం పోరాడాల్సి వచ్చింది. 2022 వరకు కేవలం 8 ఫస్ట్-క్లాస్ మ్యాచ్లు మాత్రమే ఆడిన అతను, ఆ ఏడాది మధ్యప్రదేశ్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ గెలవడంలో కీలక పాత్ర పోషించి వెలుగులోకి వచ్చాడు. నాకౌట్ దశలో 13 వికెట్లు పడగొట్టడమే కాకుండా, ఒక అర్ధ సెంచరీతో జట్టు విజయంలో తన వంతు సహకారం అందించాడు. ఇక గతేడాది రంజీ సీజన్ అయితే అతని కెరీర్లోనే అత్యుత్తమంగా నిలిచింది. బ్యాటింగ్లో 57.55 సగటుతో 518 పరుగులు, బౌలింగ్లో 20.43 సగటుతో 30 వికెట్లు తీసి ఆల్ రౌండర్గా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దీనికి ముందు జరిగిన దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరఫున కేవలం రెండు మ్యాచ్లలో 16 వికెట్లు, రెండు అర్ధ సెంచరీలు సాధించి "ప్లేయర్ ఆఫ్ ది సిరీస్" అవార్డును గెలుచుకున్నాడు. సారాంశ్ గత నెలలో ఆఫ్ఘనిస్థాన్తో జరిగిన ఏకైక టెస్టుకు నెట్ బౌలర్గా కూడా సేవలందించాడు.

సెలక్షన్కు కారణం ఇదే

రెగ్యులర్ స్పిన్నర్ వాషింగ్టన్ సుందర్ తొడ కండరాల గాయంతో తొలి టెస్టుకు దూరం కావడంతో సెలక్టర్లు ప్రత్యామ్నాయం కోసం అన్వేషించారు. శ్రీలంక జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటంతో, ఒక ఆఫ్ స్పిన్నర్ అవసరాన్ని గుర్తించారు. అదే సమయంలో సారాంశ్ జైన్ ఇటీవలే ఇండియా-ఏ జట్టుతో కలిసి శ్రీలంకలో పర్యటించాడు. అక్కడ తొలి మ్యాచ్లో సాధారణంగా రాణించినా, రెండో మ్యాచ్లో అజేయంగా 70 పరుగులు చేసి, 6 వికెట్లు పడగొట్టి తన ఎంపికకు మార్గం సుగమం చేసుకున్నాడు. ఈ ప్రదర్శనతో సెలక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించి, జాతీయ జట్టులో స్థానం దక్కించుకున్నాడు.

అరంగేట్రం చేసే అవకాశాలు

శ్రీలంక పిచ్లపై ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భారత జట్టు యాజమాన్యం భావిస్తోంది. రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఉండటం దాదాపు ఖాయం. మూడో స్పిన్నర్ స్థానం కోసం సారాంశ్ జైన్, యువ స్పిన్నర్ మానవ్ సుతార్ మధ్య పోటీ నెలకొంది. ఆఫ్ఘనిస్థాన్పై అరంగేట్రంలోనే 7 వికెట్లు తీసి సుతార్ ఆకట్టుకున్నాడు. అయితే, జట్టులో ఇప్పటికే జడేజా రూపంలో ఒక లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ ఉన్నందున, మరొకరిని ఆడించేందుకు యాజమాన్యం మొగ్గు చూపకపోవచ్చు. శ్రీలంక బ్యాటింగ్ లైనప్లో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉండటం సారాంశ్ కు కలిసొచ్చే అంశం. ఒకవేళ అతను తుది జట్టులో చోటు దక్కించుకుంటే, 1998లో రాబిన్ సింగ్ తర్వాత 33 ఏళ్ల వయసు దాటాక టెస్టు అరంగేట్రం చేసిన మరో భారత క్రికెటర్గా అరుదైన ఘనత సాధిస్తాడు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# సీనియర్ సినీ నటి పావలా శ్యామల కన్నుమూత



**అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుతో మృతి**

**'పావలా' నాటకంతో ఇంటిపేరుగా స్థిరపడిన నేతి శ్యామల**

**250కి పైగా చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు**

**స్వర్ణకమలం, ఖడ్గం, అతడు వంటి చిత్రాలతో పాప్యులారిటీ**

ప్రముఖ సినీ నటి, క్యారెక్టర్ ఆర్టిస్ట్ పావలా శ్యామల కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి దాటాక తీవ్రమైన గుండెపోటు రావడంతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం ఆమె భౌతికకాయాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.దాదాపు నాలుగు దశాబ్దాల పాటు సాగిన తన సినీ ప్రయాణంలో పావలా శ్యామల 250కి పైగా చిత్రాలలో నటించారు. 1985లో వచ్చిన 'బాబాయ్ అబ్బాయ్' చిత్రంతో వెండితెరకు పరిచయమైనప్పటికీ, కె. విశ్వనాథ్ దర్శకత్వంలోని 'స్వర్ణకమలం' సినిమాతో ఆమెకు మంచి గుర్తింపు లభించింది. ఆ తర్వాత 'ఖడ్గం', 'ఆంధ్రావాలా', 'అతడు', 'గోలీమార్' వంటి అనేక విజయవంతమైన చిత్రాల్లో తనదైన సహజ నటనతో, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించారు. ఏపీలోని గుంటూరు జిల్లా అమరావతిలో 1951లో జన్మించిన శ్యామల అసలు పేరు నేతి శ్యామల. నటనపై ఆసక్తితో తొలుత రంగస్థల నటిగా, రేడియో ఆర్టిస్ట్‌గా ప్రస్థానం ప్రారంభించారు. ఆమె నటించిన 'పావలా' అనే నాటకం విశేష ప్రజాదరణ పొందడంతో అదే ఆమె ఇంటిపేరుగా స్థిరపడిపోయింది. తన అమాయకత్వంతో కూడిన నటనతో తెలుగు ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేశారు. ఆమె మరణవార్తతో తెలుగు సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది.

## ఇకపై నా ప్రయాణం సాధారణంగా ఉండదు: పొలిటికల్ ఎంట్రీపై క్లూ ఇచ్చిన హీరో విశాల్

నటుడిగా ప్రజల నుంచి ఎంతో అభిమానాన్ని పొందానన్న విశాల్

మీ కోసం ఏదో ఒకటి చేయాలని నిశ్చయించుకున్నానని వ్యాఖ్య

సమయం అనుకూలిస్తే ప్రజాక్షేత్రంలో నిలబడతానని వెల్లడి

కోలీవుడ్‌లో స్టార్ హీరోలంతా వరుసగా రాజకీయ బాట పడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే 'తమిళగ వెట్రి కళగం' పార్టీతో తుపాను సృష్టించిన విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. మరోవైపు, ఇటీవల మరో హీరో ధనుష్ చేసిన కామెంట్స్ ఆయన కూడా పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారనే చర్చకు తెరలేపాయి. తాజాగా ఈ జాబితాలో మాస్ హీరో విశాల్ కూడా చేరారు. ఓ బహిరంగ సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు తమిళనాడులో తీవ్ర ఆసక్తి రేకెత్తిస్తున్నాయి.సినిమా రంగంలో ఇన్నాళ్లూ సంపాదించుకున్న ప్రజాదరణను, మంచి పేరును ఇకపై ప్రజాసేవ కోసం ఉపయోగించాలని భావిస్తున్నట్లు విశాల్ ప్రకటించారు. "ఇన్ని సంవత్సరాలుగా ఇండస్ట్రీలో నటుడిగా మీ నుంచి ఎంతో ప్రేమను, అభిమానాన్ని పొందాను. ఆ అభిమానానికి, ప్రేమకు ప్రతిఫలంగా మీకు తిరిగి ఏదో ఒకటి చేయాలని బలంగా నిశ్చయించుకున్నాను. ఇకపై నా ప్రయాణం గతంలో మాదిరి సాధారణంగా ఉండదు. నేరుగా, అత్యంత నిజాయతీగా ప్రజలకు సేవ చేయాలనుకుంటున్నాను. అన్ని రకాలుగా మీకు అండగా ఉంటాను" అని వ్యాఖ్యానించారు.ఇప్పటికే నడిగర్ సంగమ్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ బాధ్యతల్లో తనదైన ముద్ర వేసిన విశాల్, గతంలోనూ ఆర్‌కే నగర్ ఉపఎన్నికలో పోటీకి యత్నించిన సంగతి తెలిసిందే. రాజకీయ నాయకులు సరిగా పనిచేయనందునే కొత్త రక్తం రాజకీయాల్లోకి రావాల్సి వస్తోందని, త్వరలోనే తన రాజకీయ పయనానికి సంబంధించి పూర్తి వివరాలు వెల్లడిస్తానని సూచించారు. ఇకపై తన అభిమాన సంఘాన్ని ప్రజా సేవ కోసం కూడా నడిపిస్తానని తెలిపారు. తన ఆలోచన వెనుక రాజకీయ ప్రయోజనాలు లేవని... సమయం అనుకూలిస్తే ప్రజల కోసం ప్రజాక్షేత్రంలో నిలబడతానని స్పష్టం చేశారు. విశాల్ వ్యాఖ్యలను బట్టి ఆయన త్వరలోనే సొంత పార్టీ ప్రకటన లేదా క్రియాశీల రాజకీయాల్లోకి దిగడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# 'శ్రీనివాస మంగాపురం' రన్ టైమ్ ఇదే!

ఒక సినిమా కథలో దర్శకుడికి ఎంత నమ్మకం, స్పష్టత ఉన్నాయో చెప్పడానికి ఆ చిత్ర నిడివి కూడా ఒక నిదర్శనంగా నిలుస్తుంది. తాజాగా, దర్శకుడు అజయ్ భూపతి తన కొత్త చిత్రం 'శ్రీనివాస మంగాపురం' రన్‌టైమ్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా 2 గంటల 35 నిమిషాల నిడివితో ప్రేక్షకులను పలకరించనుంది. "సీజన్‌లోనే అత్యంత గాఢమైన ప్రేమకథ" (వీశీర్ ఱత్‌వఅంవ శ్రీశీజవ ర్‌శీతీఎ) అని ప్రచారం చేస్తున్న ఈ చిత్రానికి ఇంత నిడివిని లాక్ చేయడం, కథపై యూనిట్‌కు ఉన్న గట్టి నమ్మకాన్ని తెలియజేస్తోందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి.'=శ 100' చిత్రంతో టాలీవుడ్‌లో సంచలనం సృష్టించి, తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న దర్శకుడు అజయ్ భూపతి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆయన చిత్రాలంటేనే రా, రస్టిక్ భావోద్వేగాలకు పెట్టింది పేరు. ఇప్పుడు పూర్తిస్థాయి ప్రేమకథతో వస్తుండటంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రంతో ఘట్టమనేని కుటుంబం నుంచి జైకృష్ణ హీరోగా తెలుగు తెరకు పరిచయం కానుండటం మరో ప్రధాన ఆకర్షణ. ఇదే సినిమాతో బాలీవుడ్ భామ రవీనా టాండన్ కుమార్తె రాషా థడానీ కూడా టాలీవుడ్ అరంగేట్రం చేస్తోంది. ఇప్పటికే విడుదలైన అప్ డేట్స్ ద్వారా జయకృష్ణ ఘట్టమనేని, రాషా కెమిస్ట్రీ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో సీనియర్ నటుడు మోహన్ బాబు పవర్ ఫుల్ రోల్ లో కనిపించను న్నారు.టాలీవుడ్ లెజెండరీ నిర్మాత, వైజయంతీ మూవీస్ అధినేత సి. అశ్వనీదత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తుండటం సినిమా స్థాయిని పెంచుతోంది. చందమామ కథలు పిక్చర్స్ ఎల్ఎల్‌పి పతాకంపై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భావోద్వేగభరితమైన కథలకు తన సంగీతంతో ప్రాణం పోసే ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాశ్ కుమార్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చారు.అజయ్ భూపతి మార్క్ టేకింగ్, ఘట్టమనేని వారసుడి అరంగేట్రం, అశ్వనీదత్ సమర్పణ వంటి బలమైన అంశాలతో వస్తున్న 'శ్రీనివాస మంగాపురం' చిత్రాన్ని జులై 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.





# రిజర్వేషన్లపై ఫేక్ పోస్ట్.. తీవ్రంగా స్పందించిన శిల్పాశెట్టి

బాలీవుడ్ నటి శిల్పాశెట్టి తన పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక నకిలీ పోస్టుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని రిజర్వేషన్ల వ్యవస్థపై తాను స్పందించినట్లుగా జరుగుతున్న ప్రచారాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అదంతా పూర్తిగా కల్పితమని, దురుద్దేశంతో చేస్తున్న తప్పుడు ప్రచారమని ఆమె కొట్టిపారేశారు. ఇటువంటి తప్పుడు వార్తలను ఎవరూ నమ్మవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శిల్పాశెట్టి ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి పోస్ట్ చేసినట్లుగా ఉన్న ఒక స్క్రీన్‌షాట్ ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. "జనరల్ కేటగిరీ వైద్యులు కేవలం జనరల్ కేటగిరీ రోగులకు మాత్రమే చికిత్స చేయాలి. ఇతర కులాల వైద్యులు వారి వారి కులాల వారికి మాత్రమే చికిత్స అందిస్తే, రిజర్వేషన్లు వద్దనే డిమాండ్ వస్తుంది. రిజర్వేషన్ ద్వారా నైపుణ్యం రాదు" అని ఆ పోస్టులో పేర్కొన్నారు.ఈ ప్రచారంపై శిల్పాశెట్టి 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ వివరణ ఇచ్చారు. "రిజర్వేషన్లపై నా పేరుతో ఇటువంటి తప్పుడు ప్రకటనలు వైరల్ కావడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇది పూర్తిగా కల్పితం మరియు దురుద్దేశపూర్వక ప్రచారం. దయచేసి ఇటువంటి నకిలీ వార్తలను నమ్మకండి" అని ఆమె పోస్ట్ చేశారు. అయితే, సదరు పోస్టును ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో సృష్టించి ఉండవచ్చని భావిస్తున్నారు.ఈ వార్త మీకు నచ్చిందా?.. నచ్చిన వార్తలను మీ మిత్రులతో కూడా పంచు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com